క్లుప్తంగా

అప్రెంటిస్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

రాజమహేంద్రవరం రూరల్: ఐటీఐల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రావులపాలెంలోని లుమరిస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అప్రెంటిస్ శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ఆర్ఆర్ క్రిష్టన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కంపెనీలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండీషనింగ్ ట్రేడుల్లో అర్హులకు అప్రెంటిస్ అవకాశాలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 7న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటీఐ, రాజమహేంద్రవరంలో తమ దరఖాస్తులను, ఐటీఐ ఉత్తీర్ణత సర్టిఫికెట్ కాపీలతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

మార్కెట్‌లోకి ఆల్‌న్యూ అమేజ్ థర్డ్ జనరేషన్ కారు



కార్‌ను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరులు

రాజమహేంద్రవరం రూరల్: తూర్పుగోదావరి జిల్లా మార్కెట్‌లోకి బుధవారం ఎలైట్ హోండా షోరూమ్‌లో ఆల్‌న్యూ అమేజ్ థర్డ్ జనరేషన్ కారును రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎలైట్ హోండా సీఈఓ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఈ కారులో అవుట్‌క్లాస్ ఎక్స్‌టీరియర్, ఇంటీరియర్, సేఫ్టీ, కంఫర్ట్, స్టోరేజ్, కన్వీనియన్స్ ఫీచర్స్ ఉన్నాయన్నారు. ఇండస్ట్రీ ఫస్ట్ హోండా సెన్సింగ్ (అడాస్ లెవెల్-2) ఫీచర్స్‌తో పాటు ఎల్ఈడీ హెడ్‌లైట్స్, లేన్‌వాచ్ కెమెరా, హోండా కనెక్ట్ వంటి అత్యాధునిక సరికొత్త ఫీచర్స్ ఉన్నాయన్నారు. ఈ కార్ మాన్యువల్, ఆటోమేటిక్‌లో మూడు వేరియంట్స్‌లో లభిస్తాయన్నారు. ఆల్‌న్యూ అమేజ్ థర్డ్ జనరేషన్ కారు ప్రారంభ ధర రూ.7.99 లక్షల నుంచి లభ్యమవుతుందన్నారు. ఎలైట్ హోండా ఏజీఎం సేల్స్ నరేంద్ర, ఏజీఎం సర్వీస్ ఆలీ పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన కల్పించాలి

కంబాలచెరువు: ఇంటింటా సర్వేలో మధుమేహం, అధిక రక్తపోటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ ఎన్.వసుంధర సూచించారు. స్థానిక లాలాచెరువు, దివాన్‌చెరువులోని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లను ఆమె బుధవారం సందర్శించారు. ఎన్‌సీడీ– సీడీ 3.0 సర్వేపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. టీబీ పరీక్షలు తక్కువగా నమోదు అవుతున్నాయని, సిబ్బంది అలెర్ట్‌గా ఉండాలన్నారు. లెప్రసీ సస్పెక్ట్‌లను గుర్తించి వారికి మందులు ఇవ్వాలని, హెచ్ఐవీ పరీక్షలు పెంచాలన్నారు. బరువు తక్కువగా వున్నవారికి టీబీ టెస్ట్ చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా రికార్డులు, రిపోర్టులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

సినిమాలు



శ్యామల	: పుష్ప–2
సూర్యమినీ	: పుష్ప–2
సూర్యప్యాలెస్	: పుష్ప–2
శివజ్యోతి	: పుష్ప–2
అనుశ్రీ	: పుష్ప–2
స్వామి	: పుష్ప–2
అశోక	: పుష్ప–2
రాజా	: పుష్ప–2
రంభ	: పుష్ప–2
ఊర్వశి	: పుష్ప–2
మేనక	: పుష్ప–2
కుమారి	: పుష్ప–2
అప్సర	: పుష్ప–2
నామవరం	
వీఎస్ మహల్	: పుష్ప–2
ధవళేశ్వరం	
మురళీకృష్ణ	: పుష్ప–2
కడియం	
వెంకటసూర్య	: పుష్ప–2

సుబ్రహ్మణ్య షష్ఠికి వేళాయె..

- ఆలయాల్లో పూర్తయిన ఏర్పాట్లు
- నగరంలో ప్రసిద్ధి చెందిన ఆలయాలెన్నో

సీటీఆర్ఐ: సుబ్రహ్మణ్య షష్ఠికి వేళయ్యింది.. ఆ స్వామిని కొలుచే వేడుకకు సర్వం సిద్ధమైంది. వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలకు నగరంలోని ప్రముఖ ఆలయాలు ముస్తాబవుతున్నాయి. రాజమహేంద్రవరంలోని కోరుకొండ రోడ్డులోని ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వందేళ్ల పైబడి చరిత్ర కలిగిన ఈ సుబ్రహ్మణ్యేశ్వరుని దేవాలయంలో స్వామివారు నాగబంధ శివలింగంగా దర్శనమిస్తారు. నగరంలో సుబ్రహ్మణ్యేశ్వరుని ప్రధాన ఆలయం ఇదొక్కటే కావడం విశేషం. ఈ నేపథ్యంలో విశేష సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయశాఖ, ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ సారి షష్ఠి 6వ తేదీ ఉదయం 10.48 గంటలకు ప్రారంభం కాగా, శనివారం ఉదయం 9.24 గంటలతో ముగిస్తోంది. అందువల్ల శనివారం ఉదయమే స్వామివారిని దర్శించుకుంటారని పండితులు చెబుతున్నారు. శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంటకు ఇక్కడ ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయి. శనివారం తెల్లవారుజాము నుంచి స్వామివారి దర్శనాలకు భక్తులను అనుమతిస్తారు. అలాగే గోదావరి గట్టున ఉన్న శృంగేరి జగద్గురు శారదా మఠం, శంకర పీఠంలో అష్టనాగదేవత సహిత శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు నిర్వహించనున్నారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం భూగర్భంలో దొరికిన స్వామివారిని ఇక్కడ ప్రతిష్ఠించారు. స్వామిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు శంకర పీఠానికి తరలిరానున్నారు. గాయత్రీ అక్షర పీఠంలో కొలువుదీరిన సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు జరగనున్నాయి.



కోరుకొండ రోడ్డులోని సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాట్లు



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం

స్థానిక లాలాచెరువులోని చాడేశ్వరీనగర్‌లో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇక్కడ స్వామివారు సర్పరూపంలో దర్శనమిస్తారు. గురువారం ఉదయం 6 గంటలకు సుబ్రహ్మణ్య హోమం, 6న దివ్య కల్యాణం, 7న ఉదయం నుంచి స్వామివారికి విశేష పూజలు, 9న ఉదయం 6 గంటలకు వసంతోత్సవం, సాయంత్రం నక్షత్ర హారతి, 15వ తేదీ అన్న సమారాధనతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యుడు చింతా శ్రీనివాస్ తెలిపారు.



చాడేశ్వరీనగర్‌లో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

సంతానం కలుగుతుందని నమ్మకం

సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహం ఉంటే వంశాభివృద్ధి జరుగుతుంది. సంతానం లేని వారికి సంతానం కలుగుతుంది. ఎవరి జాతకంలోనైనా నాగ, కాల సర్ప దోషాలు, ఆర్థిక, రుణ బాధలు ఉంటే తొలగిపోతాయి. షష్ఠి రోజు సంతానం లేని భార్యభర్తలు స్వామిని కొలుస్తే సంతానం కలుగుతుందని నమ్మకం.

– తాతయ్యశాస్త్రి, శ్రీశృంగేరి జగద్గురు మహాసంస్థానం ప్రధాన అర్చకుడు

త్రీఫేజ్ విద్యుత్ ఏర్పాటు చేయాలి



విద్యుత్ శాఖ ఎస్ఈ తిలక్‌కుమార్‌ను కలసిన సర్పంచ్ స్టాలిన్

కడియం: మండలంలోని జేగురుపాడు గ్రామానికి త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ ఎస్ఈ తిలక్‌కుమార్‌కు గ్రామ సర్పంచ్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్ర స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఈ తిలక్‌కుమార్‌ని కలిసిన స్టాలిన్ త్రీఫేజ్ సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలిపారు. జగనన్న కాలనీ వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటైన నేపథ్యంలో అక్కడి నుంచి జేగురుపాడుకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి సరఫరా చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఇందుకు ప్రతిపాదనలు సిద్ధమైనప్పటికీ గత ఎనిమిది నెలలుగా పనులు ప్రారంభం కాలేదన్నారు. తక్షణం ఈ పనులను ప్రారంభించి జేగురుపాడు గ్రామానికి త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖుడు కంటిపూడి అమర్‌నాథ్ పాల్గొన్నారు.

అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలి



ఎంఈఓ కార్యాలయ అధికారులకు వినతి అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

రాజమహేంద్రవరం రూరల్: విద్యాశాఖ అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలని యూటీఎఫ్ రూరల్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనార్దన్, శ్రీనివాస్‌లు, జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం హుకుంపేటలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద విద్యాశాఖ అధికారులు అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలని కోరుతూ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనార్దన్, శ్రీనివాస్, రమేష్ మాట్లాడుతూ పాఠశాలల పనివేళల పెంపు, 10 శాతం మించి ఉపాధ్యాయులు సెలవులు పెట్టరాదనే ఆంక్షలు, విద్యార్థులు వివరాలు ఆపార్‌లో నమోదు ఇలా ప్రతి ఒక్క నిర్ణయం అసంబద్ధంగానే ఉంటున్నాయన్నారు. దీనిపై విద్యాశాఖాధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం వినతిపత్రంను ఎంఎస్ కోఆర్డినేటర్ వంశీకృష్ణంరాజుకు అందజేశారు. కార్యక్రమంలో కోశాధికారి అనిల్, యూటీఎఫ్ నాయకులు సరోజిని, ప్రకాష్, నానాజీ, సత్యనారాయణ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ సర్వే

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ సర్వే పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు బుధవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3వ తరగతి బాలురు 402 మంది, బాలికలు 478 పరీక్ష రాశారన్నారు. 6వ తరగతి బాలురు 445, బాలికలు 533 మంది హాజరు కాగా, 9వ తరగతి బాలురు 462, బాలికలు 666 మంది హాజరయ్యారన్నారు. పరీక్షతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులకు పాఠశాల హెచ్ఎంలకు ఇచ్చిన ప్రశ్నావళిని విధిగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించడానికి ఈ ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నారన్నారు. జాంపేటలోని లూథరన్ ఎయిడెడ్ ఎస్‌కేవీటీలలో జరుగుతున్న పరీక్షను జిల్లా సర్వేక్షణ్ సర్వే కో ఆర్డినేటర్ దేవా అనిత, ప్రధానోపాధ్యాయిని మేరీ పెరల్స్ పరిశీలించారు. పరీక్షల పరిశీలకుల నుంచి సమాచారాన్ని తీసుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిశీలకులు డి.గీత, డైట్ కళాశాల ఫీల్డ్ ఇన్‌స్ట్రక్టర్లు శాంతి, హిమబిందు, హెచ్ఎం ఎంవీఎం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ కాలనీలోని బీఈఎమ్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల, ఆంధ్రనగర్‌లోని పవర్స్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలను, అశోకా థియేటర్ వద్ద ఎస్ఎస్‌బీ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ పరీక్షను అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్ కుమార్ సందర్శించి ప్రధానోపాధ్యాయులు, పరిశీలకులకు సూచనలు చేశారు.

పాడిగేదెల పెంపకంపై దృష్టి సారించాలి

రాజమహేంద్రవరం రూరల్: రైతులు వ్యవసాయంతో పాటు పాడి గేదెల పెంపకంపై దృష్టి సారిస్తే లాభాలు పొందవచ్చని మండల పశువైద్యాధికారి పి.వెంకట్రావు అన్నారు. బుధవారం రాజవోలు గ్రామంలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో భాగంగా రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అసోసియేట్ డీన్ డాక్టర్ డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం, పెరటి తోటల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అక్కడి పశు వైద్యశాలలో వైద్య శిబిరం నిర్వహించిన పి.వెంకటరావు పాడి పశువుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పాడి పశువుల ఆవాసాన్ని హెడ్ టు హెడ్ పద్ధతిలో ఏర్పరచినట్లయితే వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చన్నారు. పశు వైద్య శాల ద్వారా 6 రకాల సేవలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వాటిలో నట్టల నివారణ మందులు, వ్యాక్సినేషన్, కాస్ట్రేషన్ (కృత్రిమ గర్భధారణ) వంటి సేవలను అందిస్తున్నామని తెలిపారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్లాంట్ ఫిజియోలజీ డాక్టర్ బి.సంతోష్ మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్బెండిజం వాడాలని రైతులకు సూచించారు. హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సీహెచ్ సునీత మాట్లాడుతూ పెరటి తోట పెంపకంపై వివరించారు. పెరటి తోటల పెంపకం ద్వారా సేంద్రియ కూరగాయలను ఇంటి వద్దనే ఏ విధంగా పండించాలనేది తెలిపారు. పురుగు మందుల రహిత ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు దరిచేరవన్నారు. పెరటి తోటల పెంపకంతో రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చనని ఆమె తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జ్ డాక్టర్ సీహెచ్ సునీత, సీహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థినీ విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పాడి పశువుల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న మండల పశు వైద్యాధికారి వెంకటరావు

200 మందికి వైద్య సేవలు



శిబిరంలో వైద్య సేవలందిస్తున్న లెనోరా డెంటల్ కళాశాల వైద్యులు

రాజమహేంద్రవరం రూరల్: హుకుంపేట వెంకటగిరిలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు కరుటూరి శ్రీనివాసరావు ఇంటి వద్ద బుధవారం లెనోరా డెంటల్ కాలేజీ, నల్లమిల్లి రామకామేశ్వరరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మంది సేవలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరంలో అవసరమైనవారికి ఈ నెల 11, 12వ తేదీల్లో వైఎంవీఏ హాల్లో జరిగే ఉచిత మెగా వైద్య శిబిరంలో పిప్పళ్లకు సిమెంట్ పెట్టడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. దీనిని మాజీ సర్పంచ్ బొప్పన నాగేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ బొప్పన సుబ్బారావు, టీడీపీ నేతలు సందర్శించారు. సేవలందించిన వైద్యులు, చారిటబుల్ ట్రస్టు అధినేత నల్లమిల్లి సుబ్బారావు, కరుటూరి శ్రీనివాసరావులను పలువురు అభినందించారు.

రేషన్ బియ్యం స్వాధీనం

మధురపూడి: కోరుకొండ మండలం శ్రీరంగపట్నం నుంచి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని బుధవారం కోరుకొండ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై శ్యామ్ సుందర్ కథనం ప్రకారం.. 80 బస్తాల్లో రూ.1.38 లక్షల విలువైన బియ్యాన్ని వ్యాన్‌లో తరలిస్తున్నట్టు వచ్చిన సమాచారంతో పోలీసులు తనిఖీలు చేసి పట్టుకున్నారు. నిందితులు బొజ్జపు శ్రీనివాస్, జోగవరపు కుమార్‌లను అరెస్టు చేశారు. ఆ బియ్యాన్ని సివిల్ సప్లయిస్ విభాగం డీటీకి అప్పగించారు. రేషన్ బియ్యం తరలింపుపై కఠిన చర్యలుంటాయని ఎస్సై శ్యామ్‌సుందర్ హెచ్చరించారు.

అమర గాయకుడు ఘంటసాల

ధవళేశ్వరం: అమర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని ధవళేశ్వరం ఇరిగేషన్ కార్యాలయం సమీపంలోని ఘంటసాల విగ్రహం వద్ద నిర్వహించారు. గోదావరి కల్చరల్ అసోసియేషన్, రాకా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాలి సుబ్బరాజు, అధ్యక్షుడు రాకా రమణ మాట్లాడుతూ ఘంటసాల తెలుగు సినిమా పాటలతో దేశానికే తెలుగు వారి ఘనతను చాటారన్నారు. కార్యాధ్యక్షుడు యర్రమోతు ధర్మరాజు మాట్లాడుతూ ఘంటసాల గానం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని, ఆయనకు భారతరత్న పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వేగిశెట్టి కోదండ రామారావు, బొబ్బిలి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కాశీ విశ్వేశ్వరరావు, రాజేశ్వరరావు, గాయకులు దేవ కుమార్, భమిడిపాటి రామకృష్ణ, గ్రంధి జగన్నాథం, కేఎస్ గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు. కడియం: తన మధురమైన గాత్రంతో ఎన్నో అద్భుతమైన గీతాలను మనకు అందించిన ఘంటసాల అమర గాయకుడు అని పలువురు పేర్కొన్నారు. వేమగిరిలో ఘంటసాల అభిమాని ప్రత్తిపాటి నల్లరాజు ఆధ్వర్యంలో ఆయన జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటసాల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో కొత్తూరి బాలనాగేశ్వరరావు, సుబ్బారావు, సాయిరామ్ ఆటో యూనియన్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



వేమగిరిలో ఘంటసాల చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న అభిమానులు



ధవళేశ్వరంలో ఘంటసాల విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న సభ్యులు

పాస్టర్స్ ఫెలోషిప్ ఐక్య క్రిస్మస్ వేడుకలు

కడియం: స్థానిక పాస్టర్ కె.ఎలీషా ప్రార్థనా మందిరంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్, క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవకుల ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనికి ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, సెక్రటరీ సీహెచ్ రత్నదీప్ అధ్యక్షత వహించారు. ఫెలోషిప్ ప్రెసిడెంట్ కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరంజ్యోతి, రాజమహేంద్రవరం రూరల్ రీజినల్ ఏఐసీసీ ప్రెసిడెంట్ కె.జయశీల్, మండల ఏఐసీసీ ప్రెసిడెంట్ బిషప్ సాలొమోను, కడియం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ వెలుగుబంటి రఘురామ్, వైఎస్సార్ సీపీ నాయకుడు గిరజాల బాబు, మండల కాంగ్రెస్ నాయకుడు టి.కొండ్రాజులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య వర్తమానికులుగా గేట్ వే మినిస్ట్రీస్ అధినేత వీఎస్‌సీ ప్రసాద్, వర్డ్ ఇన్ యాక్షన్ అవుట్ రీచ్ మినిస్ట్రీస్ అధినేత జోషఫ్‌బాబు ఘనమైన వాక్య సందేశాలు అందించారు. అలాగే ముఖ్య అతిథిగా విచ్చేసిన అమృత రాజు క్రిస్టమస్ శుభాలు తెలిపారు.



కడియంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు

చర్చి వార్షికోత్సవం

సీటీఆర్ఐ: రెవరెండ్ డాక్టర్ మల్లిపూడి నెల్సన్ అయ్యగారు ఆదర్శనీయుడని వక్తలు కొనియాడారు. బుధవారం రాజమహేంద్రవరం బైపాస్ రోడ్‌లోని మల్లిపూడి నెల్సన్ మెమోరియల్ చర్చి వార్షికోత్సవాన్ని సంఘ కాపరి అభిషిక్తా ఆచార్య రెవరెండ్ మల్లిపూడి మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా గడ్డం నెల్సన్‌బాబు, ఐ.కమలాకర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సిమెంట్రీ పేటలో చర్చి నిర్మించి ఎందరికో రక్షణ కల్పించారన్నారు. నిరుపేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివించిన ఘనత రెవరెండ్ డాక్టర్ మల్లిపూడి నెల్సన్ అయ్యగారికే దక్కుతుందన్నారు. బైబిల్ ట్రైనింగ్‌లో శిక్షణ పొందిన పాస్టర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. వైరాల అప్పారావు, కొమ్ము దేవానందం, కొమ్ము యేసురాజు, వైరాల రమణ, యార్లగడ్డ జాన్ సుందర్‌రావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రెవరెండ్ కమలాకర్‌రావు తదితరులు

గోతుల్లో పడి ఇంకెన్ని ప్రాణాలు పోవాలి?

- పేదలంటే అంత చిన్నచూపా
- స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ కొండబాబు

సీటీఆర్ఐ: స్థానిక సింహాచలనగర్, సుబ్బారావు నగర్ పరిధిలోని క్వారీ లోతుల్లో పడి ఇంకెన్ని ప్రాణాలు పోవాలని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు ప్రశ్నించారు. క్వారీ గోతుల్లోపడి ఓ వ్యక్తి మృతి చెందాడని చెప్పారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన మైన్స్ ఏడీ కార్యాలయానికి వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో కొండబాబు మాట్లాడుతూ క్వారీ గోతులు పూడ్చాలని తాను 2011 నుంచి పోరాటం చేస్తున్నానని, హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా సంబంధిత అధికారులు, క్వారీ యజమానులు గోతులు పూడ్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని మండిపడ్డారు. తన న్యాయ పోరాటాన్ని ఏ శక్తులు అడ్డుకుంటున్నాయో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నారే తప్ప సమస్య మాత్రం అలాగే ఉంటోందని విచారం వ్యక్తం చేశారు. క్వారీ గోతులు పూడ్చించాలని తాను గత సోమవారం కలెక్టర్ ప్రశాంతికి, కమిషనర్‌కు వినతిపత్రాలు సమర్పించి ఇంటికి వచ్చేసరికి క్వారీ గోతుల్లో మరో శవం తేలిందని ఆవేదన చెందారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతం అంటే అధికారులకు, ప్రభుత్వానికి, క్వారీ యజమానులకు అంతచిన్న చూపా అని కొండబాబు నిలదీశారు. మైన్స్ ఏడీ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు కొండబాబు సమస్యను వివరించారు. కార్యక్రమంలో కేవీఆర్ రవికుమార్, దడాల ప్రకాష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



మైన్స్ సిబ్బందితో మాట్లాడుతున్న బర్రే కొండబాబు తదితరులు

ఆర్టీసీ అధికారుల ఫోన్ నంబర్లు

జిల్లా ప్రజారవాణా అధికారి	షర్మిల అశోక	91542 91407
రాజమహేంద్రవరం డీఎం	షేక్ షబ్బం	99592 25535
డిపో అసిస్టెంట్ మేనేజర్	అజయ్‌బాబు	73829 12141
డిపో అసిస్టెంట్ ఇంజినీర్ (గ్యారేజ్)	ఎస్.నాగలక్ష్మి	79890 45549
సీనియర్ మెడికల్ ఆఫీసర్	ప్రసూనాంబ	97014 50208
డిప్యూటీ మెకానికల్ ఇంజినీర్ జోన్2	రవిశంకర్	99592 25789
డీపీటీవో అకౌంట్స్ ఆఫీసర్	ఆర్‌వీ కోటేశ్వరరావు	99592 25529
అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (కార్గో)	కె.మాధవ్	73311 47262
డీపీటీఓ పీఆర్ఓ	బి.శివకుమార్	73829 09283
చీఫ్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్	బి.మోహన్ కుమార్	73829 10603
రిజర్వేషన్ కార్యాలయం ఇన్‌చార్జ్	మహ్మద్ రియాజ్	99592 25561
డీపీటీఓ రీజినల్ కోర్ గ్రూప్ మెంబర్	జి.కృష్ణ	73829 09296
మెకానికల్ అసిస్టెంట్ ఇంజినీర్	జీఎల్ఎన్ మూర్తి	73829 11418
డీపీటీఓ ఆఫీస్ సూపరింటెండెంట్	టి.మల్లేశ్వరరావు	73829 09279
రాజమహేంద్రవరం బస్టాండ్ మేనేజర్	డి.త్రిమూర్తులు	73829 10187
హెవీ డ్రైవింగ్ స్కూల్ ట్రైనర్	వీఎస్ఎల్ రావు	99483 13344